క్లుప్తంగా

పట్టణ అధ్యక్షుడిగా నజీముద్దిన్



భూపాలపల్లి రూరల్: పట్టణ బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడిగా భూ పాలపల్లికి చెందిన నజీముద్దిన్‌ను నియమించినట్లు మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఫాజిల్ సోమవారం తెలిపారు. తన ఎన్నికకు సహరించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావుకు, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డికి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఫాజిల్‌కు జిల్లా, మండల నాయకులకు నజీముద్దిన్ కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



మహాముత్తారం: టీపీసీసీ క్యాంపేనింగ్ కమిటీ జాయింట్ కన్వీనర్‌గా మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇనుగొండ వెంకట్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామక పత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన టీపీసీసీ కాంగ్రెస్ నాయకులకు, డీసీసీ నాయకులు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

జనరల్ సెక్రటరీగా రాహుల్

మల్హర్: జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన మండల రాహుల్ నియామకమయ్యారు. ఈ మేరకు రాహుల్‌కు మంథని ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం నియామక ప్రతాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, అడ్వాలపల్లి సర్పంచ్ రాజునాయక్ సింగిల్ విండో డైరెక్టర్ మెండి, కిషన్, దేవేందర్, రమేష్, సమ్మయ్య, శ్రీనివాస్, సదానందం, సత్యం, శంకర్‌లో పాల్గొన్నారు.

ఓటమి భయంతో ఆరోపణలు



భూపాలపల్లి రూరల్: ఓడిపోతున్నాననే భయంతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తమపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు కటంగూరి రాం నరసింహారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతోనే ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఈ ఆరోపణలపై ఎస్పీకి, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు ఆకుల మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన అజ్మీరా భాస్కర్‌నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సోమవారం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు దాదూనాయక్, వంశీరాజ్, దన్‌సింగ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

తాడిచర్లలో పూజలో పాల్గొన్న మహిళలు



మొగుళ్లపల్లిలో..



కాటారం: లక్ష్మీ పూజ చేస్తున్న దంపతులు



దీపావళి పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఇళ్లు, దుకాణాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇళ్ల ముందు రంగవల్లికల చుట్టూ మట్టి దీపాలతో సుందరంగా అలంకరించారు. ప్రజలు ధనలక్ష్మి పూజలు, కేదారీశ్వరి నోములను నోచుకున్నారు. వాడ వాడన యువతీ యువకులు కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాల్చారు. బాణా సంచా మోతలు రాకెట్లు, చిచ్చుబుడ్లు, తారాజువ్వలతో ఆకాశం రంగు రంగుల వెలుగులతో మెరుపులు కనువిందు చేశాయి.

– సాక్షి నెట్‌వర్క్



కాటారం: క్రాకర్స్ కాల్చుతున్న చిన్నారులు



మొగుళ్లపల్లి: దీపావళి వేడుకల్లో కుటుంబ సభ్యులు



చిట్యాలలో..



టేకుమట్లలో..



మొగుళ్లపల్లిలో..

అందరికీ పోడు పట్టాలు ఇస్తాం..

- ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క

గోవిందరావుపేట: గిరిజనులకు, గిరిజనేతరులకు అందరికీ పోడు పట్టాలు ఇస్తాం అని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అన్నారు. మండలంలోని పస్రా, చల్వాయి, మచ్చాపూర్ గ్రామాల్లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూమిని సాగు చేసుకునే ప్రతి ఒక్కరికి పట్టాలు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. గిరిజన, గిరిజనేతరులు అనే భేదం లేకుండా అందరికి పోడు పట్టాలు అందిస్తా అని తెలిపారు. జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మండల అధ్యక్షుల పాలడుగు వెంకటకృష్ణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు జంపాల ప్రభాకర్, తేళ్ల హరిప్రసాద్, పన్నాల ఎల్లారెడ్డి, పులుగుజ్జు వెంకన్న, గ్రామ అధ్యక్షుడు సోమసాని నారాయనస్వామి, ప్రకాశ్, బద్దం లింగారెడ్డి పాల్గొన్నారు.

ములుగు: మంత్రి హరీష్‌రావు చేసిన తనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీతక్క మాట్లాడారు. పిలిస్తే బీఆర్ఎస్‌లో పోలేదని, ప్రజలకు దగ్గరవుతుందని హైదరాబాద్ కేంద్రంగా లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. సీతక్క వెంట టీపీసీసీ కార్యదర్శి కూచన రవళి, డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్ పాల్గొన్నారు.

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నలుబోలు శ్రీధర్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే సీతక్క కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పార్టీలో చేరిన నాయకులకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.



గోవిందరావుపేట: మచ్చాపూర్ గ్రామస్తులతో మాట్లాడుతున్న సీతక్క

ఎస్ఎస్ తాడ్వాయి: ప్రజలకు కష్టసుఖాల్లో ఎల్లవేళలో అండగా ఉంటున్న సీతక్కను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలో కొశెట్టివాయి గ్రామానికి చెందిన పలువురు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద పంబాపూర్ సర్పంచ్ ఎల్లబోయిన జానకిరాంబాబు, నాయకులు లక్ష్మయ్య, బాగే నర్సింహులు ఆధ్వర్యంలో పార్టీలో చేరగా దేవేందర్ వారికి కండువా కప్పి ఆహ్వానించారు.

కన్నాయిగూడెం: మండలంలోని దేవాదుల, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు ఎండీ.ఇర్ఫాన్, అభిషేక్, చిలుముల సుదర్శన్, ఎండీ రహీమ్ కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న నాయకులు

కాటారం: మండలంలోని ధన్వాడలో డీపీఎల్(దేవేందర్ ప్రిమియం లీగ్) క్రికెట్ టోర్నీ సోమవారం ప్రారంభమైంది. ఈ క్రికెట్ టోర్నీని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, టోర్నీ నిర్వాహకుడు తుల్సెగారి దేవేందర్‌పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదు మండలాల్లోని క్రికెట్ క్రీడాకారులను ఒక వేదిక పైకి తీసుకొచ్చి వారి ప్రతిభను వెలికి తీయడంలో భాగంగా ప్రతి ఏడాది టోర్నీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టోర్నీల ద్వారా క్రీడాకారుల క్రీడా నైపుణ్యత పెంపొందుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. విజేతలకు ట్రోఫీతో పాటు నగదు ప్రోత్సాహం అందజేయనున్నట్లు తెలిపారు. మాజీ సర్పంచ్ తొంబర్ల రమణ, నాయకులు జంగిలి రమేశ్, కొండల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి..



మొగుళ్లపల్లి: ముల్కలపల్లిలో ప్రచారం చేస్తున్న కీర్తిరెడ్డి



శాయంపేట: సమావేశంలో మాట్లాడుతున్న కీర్తిరెడ్డి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి

మొగుళ్లపల్లి: ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమివ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముల్కలపల్లి, కోర్కిశాల, పోతుగల్లు గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు తరలివచ్చి కీర్తిరెడ్డికి మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీలు మారే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ సురేష్ పాల్గొన్నారు.

రేగొండ: సామాజిక న్యాయమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కీర్తిరెడ్డి హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు వెన్నంపల్లి పాపయ్య, నిశీధర్ రెడ్డి, లింగంపల్లి ప్రసాదరావు, తిరుపతిరావు, మనోహర్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

శాయంపేట: ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గండ్ర సత్యనారాయణరావులు కేవలం పదవుల కోసమే పాకులాడుతున్నారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తుందని, బీసీ, ఎస్సీ వర్గీకరణ నినాదాలతో ముందుకు సాగుతుందన్నారు. అనంతరం మైలారం గ్రామానికి చెందిన సిరిపురం కొమురయ్య, మోతే విక్రంతో పాటు 20మంది పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని సీఆర్‌నగర్‌లో బీజేపీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి కీర్తిరెడ్డిని గెలిపించాలని కోరారు. కేంద్రం అందించే సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఎంపీపీ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం..'

టేకుమట్ల: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, వెలిశాల సర్పంచ్ చింతలపల్లి విజయ స్వామిరావులపై స్థానిక ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్ర ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్ పెర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సత్యనారాయణరావుకు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఎమ్మెల్యే గండ్ర, అతడి అనుచరులు మతిభ్రమించి మాట్లాడుతూన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఆరోపణలు మరోసారి పునరావృతం అయితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి, బండ శ్రీకాంత్, వీరేశం, రాజయ్య, రాజమౌళి, బండి రవీందర్, శాస్త్రాల కిరణ్, సంపత్, కుమార్, క్రాంతి, తోట గట్టయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీష్

ఆర్థిక సాయం

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి గ్రామానికి చెందిన తిప్పనపల్లి పవన్ ఎనిమిది నెలల చిన్న కుమారుడు అనారోగ్య సమస్యతో బాధపుడుతున్నాడు. ఈ మేరకు హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు. వారి ఆర్థిక పరిస్థితి బాగలేక దాతలు ఆదుకోవాలని కోరగా ముప్పనపల్లి సహయ నిధి సభ్యులు స్పందించి సతీష్ ఆధ్వర్యంలో రూ.15 వేలు సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ.ఫైజోద్దిన్, ప్రకాశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు




నాయకుల ఇంటింటి ప్రచారం

మల్హర్/కాటారం: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధును గెలిపించాలని మల్హర్ మండలంలోని అన్సాన్‌పల్లి, నాచారం గ్రామంలో బీసీ సంఘం, నాయకులు ప్రచారం చేశారు. అలాగే కొండంపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కాటారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్ ఆధ్వర్యంలో పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు అందజేస్తూ అవగాహన కల్పించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

మహదేవపూర్: యువకుల దాడిలో గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం మృతిచెందాడు. పూజారిగా చేస్తున్న మండలకేంద్రానికి చెందిన కొత్తవడ్ల శివనందచారిపై శుక్రవారం ఇద్దరు యువకులు కర్రలతో దాడి చేశారు. స్థానికులు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతిచెందాడు.



శివనందచారి (ఫైల్)

'పాస్టర్స్ అసోసియేషన్‌కు సంబంధం లేదు'

వెంకటాపురం(కె): భద్రాచలం నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉబ్బా సీతారాములు(యోహన్) నామినేషన్‌కు (జేఎస్టీపీఎఫ్) ఫెలోషిప్‌లో ఉన్న పాస్టర్స్ అసోసియేషన్‌కు ఎలాంటి సంబంధం లేదని వెంకటాపురం, వాజేడు మండలాల పాస్టర్స్ అసోసియేషన్ సంఘం నాయకుడు కంతి ఎలీషా బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రంగరాజాపురం కాలనీలో పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాస్టర్స్ ప్రార్థనలు మాత్రమే చేసుకుంటామని అన్నారు. వెంకటాపురం, వాజేడు మండలాల ఉన్న పాస్టర్స్ అసోసియేషన్‌పై ఎలాంటి రాజకీయ బురద అంటించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కుంజ నేహిమియా, కిసరా జాన్ మార్క్, ప్రేమ్‌రాజ్, పున్నం సులోమన్, అంద్రయ్య, తోకల దాసు, పేతూరు డేవిడ్, లాక తదితరులు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు

మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్సై లక్ష్మణ్‌రావు

కాళేశ్వరం: మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై లక్ష్మణ్‌రావు అన్నారు. మండలంలోని చంద్రుపల్లి గ్రామంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై.. మాట్లాడుతూ.. ఎలక్షన్ సమయంలో గొడవలకు దిగకూడదని, ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా సహరించాలని కోరారు. గ్రామల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని వెల్లడించారు. సివిల్, టీఎస్ఎస్‌పీ పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇన్వర్టర్లు, జనరేటర్లే దిక్కు

- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ మధు



నాగారంలో పంట పొలాల సందర్శనలో పుట్ట మధు, నాయకులు

మంథని: కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇన్వర్టర్లు, జనరేటర్లే దిక్కని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పేర్కొన్నారు. 24గంటల కరెంట్ సరఫరాపై మంథని మండలం నాగారంలో రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా, ఐటీపరంగా, వ్యవసాయ రంగంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ముందుకు తీసుకెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని విమర్శించారు. కర్ణాటక రాష్ట్రంలో పది గంటల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక కేవలం 5 గంటలు కూడా సక్రమంగా ఇవ్వడంలేదన్నారు. కాంగ్రెస్ వేళాపాల లేని కరెంటు కావాలో బీఆర్ఎస్ సర్కార్ ఇచ్చే 24 గంటల కరెంటు కావాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు.

మీ గెలుపే మా భవిష్యత్‌కు భరోసా

'మా ఆకలి తీర్చి చదువుకు ఆటంకం లేకుండా చేశారని, మీ రుణం ఎలా తీర్చుకోవాలి' అంటూ మహాముత్తారం మండలానికి చెందిన పలువురు విద్యార్థులు పుట్ట మధును కొనియాడారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాలల్లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించగా, పలువురు విద్యార్థులు మధును మర్యాదపూర్వకంగా కలిశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతిపేద బిడ్డ ఉన్నత చదువుకు భరోసా కల్పిస్తానని, హైదరాబాద్‌లో రెండు హాస్టళ్లు ఏర్పాటు చేసి భోజన వసతి కల్పిస్తానని వారికి విద్యార్థులకు ఇచ్చారు.

అబద్ధాల గ్యారంటీలను నమ్మవద్దు

ముత్తారం(మంథని): అబద్ధాల ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్‌ను నమ్మవద్దని పుట్ట మధు పేర్కొన్నారు. సోమవారం రాత్రి మండలంలోని ధర్యపూర్, హరిపురం, పోతారంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోతో పాటు తమ సొంత మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఎంపీపీ జక్కుల ముత్తయ్యపటేల్, జెడ్పీటీసీ స్వర్ణలతఅశోక్, మండల సర్పంచుల కన్వీనర్ నూనె కుమార్, సర్పంచులు గాదం స్రవంతి శ్రీనివాస్, వేల్పూరి సంపత్ రావు, నెత్తెట్ల మహేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ముత్తారంలో మాట్లాడుతున్న పుట్ట మధు

సహజ వనరులు దోచుకోవడానికే రోడ్‌షో

ఏటూరునాగారం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఏటూరునాగారంలో రోడ్ షో ఈనెల నిర్వహించేది కేవలం ఇక్కడ ఉన్న సహజ వనరులను దోచుకోవడానికే తప్పా మరే విషయానికి కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రఘు మాట్లాడుతూ.. ఇసుక, మైనింగ్, ఖనిజ సంపదలను కొల్లకొట్టడానికే కేటీఆర్ రోడ్‌షో చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, వావిలాల ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ ఖాన్ ఉన్నారు.



మాట్లాడుతున్న చిటమట రఘు

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
కె. సుధాకర్ (ACO) : 9177258410

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి : 9951602872
Office mail : wglsakshiadvt@gmail.com